## పడమటికేశ్వాపూర్‌లో మద్య నిషేధం అమలు చేయాలి

ఎస్సైకి వినతి పత్రం ఇస్తున్న మహిళలు

బచ్చన్నపేట, సెప్టెంబర్ 24 : తమ గ్రామంలో మద్యపాన నిషేధం అమలు చేయాలని కోరుతూ మంగళవారం మండలంలోని పడమటికేశ్వాపూర్‌కు చెందిన మహిళలు ఎక్సైజ్‌తో పాటు సివిల్ పోలీసులకు వినతి పత్రాలు అందించారు. మద్యం ఏరులై పారుతున్నదని తెలిపారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు ప్రతి బెల్టు షాపులో మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని తెలిపారు. కల్తీ మద్యానికి తోడు ఎమ్మార్పీ కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారని, దీంతో ప్రజలు ఆర్థికంగా నష్టపోవడంతోపాటు ప్రాణాలకు ముప్పుగా పరిణమించిందన్నారు. అధికారులు స్పందించి తమ గ్రామంలో మద్యపాన నిషేధం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎస్సై సతీశ్‌తో పాటు జనగామలో ఎక్సైజ్ పోలీసులకు వినతి పత్రాలు అందించారు.

షేక్‌రిజ్వాన్‌బాషాకు చెక్కును అందిస్తున్న శ్రీధర్‌రెడ్డి

## వరద బాధితులకు రూ.25 వేలు విరాళం

జనగామ, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ) : విజయవాడ వరద బాధితుల సహాయార్థం పట్టణంలోని నెహ్రూపార్క్ సెయింట్ మేరీస్ పాఠశాల ప్రిన్సిపాల్ బసాని శ్రీధర్‌రెడ్డి ప్రోత్సాహంతో విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించారు. విరాళంగా సేకరించిన రూ.25 వేలను మంగళవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాను కలిసి చెక్కు రూపంలో అందజేశారు.

## మృతురాలి కుటుంబానికి బీఆర్‌ఎస్ శ్రేణుల పరామర్శ

ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 24 : మండలంలోని తానేదార్‌పల్లికి చెందిన అలుగోజు లక్ష్మి (75) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ చందర్‌రెడ్డితోపాటు బీఆర్‌ఎస్ శ్రేణులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు మృతురాలి కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు కంసాని రాజిరెడ్డి, మంతెన ధర్మారెడ్డి, చల్లా అనిల్‌రెడ్డి, గాదె పురుషోత్తం, పగిడిపల్లి వెంకటేశ్, గుండె రంజిత్, కే రమేశ్, జైహింద్,ప్రవీణ్, పద్మారెడ్డి, సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774

★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-314815

★ We are Hiring **PHARMACIST** (B.Pharmacy /M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must. Receptionist with 1Year experience (Min) Anaesthesia Technician with 2 Years experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: **7337222096**.
NTW-326335

**PLOT FOR SALE**



★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

**BUSINESS OFFER**

★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

**CHANGE OF NAME**

★I, **Velpula Chandu Sai** S/o **Velpula Veera Swamy** R/o 7-1-360/48, Padmakshi Colony, Hanamkonda, Warangal, Hanumakonda - 506001, T.G. Declare that I changed my name from **VELPULA CHANDU SAI** to **VELPULA PREM CHANDU.**
NTW-000

**CHANGE OF NAME**

★I, **MOHAMMED KHAYYUM,** S/o. **MOHAMMED SHAIK AHMEED,** R/o. H.No.11-23-768, L.B. Nagar, Kamini Beedi Function Hall, Warangal - 506002, Telangana, India have changed my father name from **AHMAD** to **MOHAMMED SHAIK AHMEED** and solemnly declare.
NTW-000

**CHANGE OF NAME**

★I, **MOHAMMED KHAJA KHAMRODDIN** S/o **MOHAMMED AHMED MOHIUDDIN,** R/o H.No. 9-3-40, Charbowli, Girmajipet, Warangal City & District -506002, T.S., India have changed my name to **MOHAMMED KHAJA KHAMRUDDIN** and solemnly declare.
NTW-000

**CHANGE OF NAME**

★I, **BILAL MOHIUDDIN** S/o **MOHAMMAD SULTAN MOHIUDDIN** R/o H.No.13-3-16, Phatak Street, Matwada, Warangal - 506002, T.S., India have changed my name to **MOHAMMED BILAL MOHIUDDIN** and solemnly declare.
NTW-000

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

# నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులపై ఎమ్మెల్యేల సమీక్ష

- కలెక్టర్‌తో వేర్వేరుగా కడియం శ్రీహరి, యశస్వినీరెడ్డి సమావేశం
- పలు అంశాలపై అధికారులతో చర్చ

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు యశస్వినీరెడ్డి, కడియం శ్రీహరి

జనగామ, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ) : నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు వంటి అంశాలపై స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, మామిడాల యశస్వినీరెడ్డి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, వివిధ శాఖల అధికారులతో మంగళవారం వేర్వేరుగా సమావేశమై అంశాల వారీగా సమీక్షించారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజక అభివృద్ధికి సంబంధించి ఇంకా ప్రారంభించని రూ.7.45 కోట్ల విలువైన 181 పనులు సహా శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల తరలింపు, ఛాగల్లు బస్టాండ్ ఏర్పాటు, రెండు ఎకరాల్లో రైతు వేదిక అంశాలపై కడియం కలెక్టర్ సహా అధికారులతో సమీక్షించారు. తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలను తొలగించి వాకింగ్‌ట్రాక్‌తో అందమైన పార్క్‌ను జిమ్‌తో సహా నిర్మాణం చేపడుతామని కలెక్టర్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయ కాంప్లెక్స్‌లో కార్యాలయాల భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని ఆయన వివరించారు. ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ నియోకవర్గంలో ఇంటిగ్రేటెడ్ భవనాల నిర్మాణాలకు ప్రభుత్వం నుంచి అనుమతి తెస్తానని, డిగ్రీ కళాశాల, గిరిజన వసతి గృహ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని, కోర్టు, పోలీస్‌స్టేషన్ భవనాల ఏర్పాటుకు స్థల పరిశీలన చేయాలని సూచించారు. తాత్కాలిక కార్యాలయాలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని, గిరిజన భవన్ నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని, చిల్పూరు ఆలయం వద్ద ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని కోరారు. పాఠశాలలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కుర్చపల్లిలో అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో రెండు గదులు నిర్మించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేశ్ కుమార్, రోహిత్‌సింగ్, ఆర్డీవో వెంకన్న, ఏవో మన్సూరి, సీపీవో శ్రీనివాస్, పీఆర్ ఈఈ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు : యశస్వినీరెడ్డి

పాలకుర్తి నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు అర్హులైన లబ్ధిదారులకు చెందేలా చర్యలు తీసుకోవాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి జిల్లా కలెక్టర్‌కు సూచించారు, మంగళవారం కలెక్టరేట్‌లో నియోజకవర్గ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. 2,505 డబల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు కాగా, వీటిలో 924 పూర్తయ్యాయని తెలిపారు. 414 మంది లబ్ధిదారులను ఎంపిక చేసి 315 మందికి కేటాయించామని, 590 మందిని ఎంపిక చేయాల్సి ఉందని కలెక్టర్ వివరించారు. ఇండ్లను అక్రమించి గృహ ప్రవేశాలు చేసిన వారితో సహా ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వారి నుంచి పోలీస్, రెవెన్యూ అధికారుల సమన్వయంతో స్వాధీనం చేసుకోవాలని ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్డీవోలు వెంకన్న, కొమరయ్య, హౌసింగ్ ఈఈ దామోదర్ రెడ్డి, పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల తహసీల్దార్లు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న స్వరూపారాణి

## నర్మెట జీపీని తనిఖీ చేసిన డీపీవో

నర్మెట, సెప్టెంబర్ 24 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారిణి నాగపురి స్వరూపారాణి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రికార్డులను పరిశీలించారు. ప్రతి రోజూ రికార్డులు, ఆదాయ, వ్యయ వివరాలు నమోదు చేయాలని సూచించారు. పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని సిబ్బందికి తెలిపారు. కాలనీలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో అరవింద్‌చౌదరి, పంచాయతీ కార్యదర్శి కందకట్ల శ్రీధర్, సిబ్బంది చిర్ర వెంకట్‌రెడ్డి ఉన్నారు.

## సర్కారు నిర్ణయంపై కలెక్టరేట్ ఎదుట ఆర్యవైశ్యుల నిరసన

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న ఆర్యవైశ్యులు

జనగామ, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ) : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్పు చేస్తూ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆర్యవైశ్య సంఘం నాయకులు మంగళవారం ఆందోళన నిర్వహించారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు పార్శి కమల్‌కుమార్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు జొన్నల రాజేశ్వర్‌రావు మాట్లాడుతూ కేబినెట్ తీసుకున్న నిర్ణయం ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసేలా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. యధావిధిగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు కొనసాగించాలని కోరారు. లేకుంటే ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు. సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు మరో పథకానికి పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు పజ్జూరి గోపయ్య, మహంకాళి హరిశ్చంద్రగుప్తా, జైన రమేశ్, బుచ్చిబాబు, గంగిశెట్టి ప్రమోద్, బుక్క రామయ్య, పాలకుర్తి సోమశేఖర్, మాశెట్టి వేణుగోపాల్, తుమ్మలపల్లి సోమేశ్వర్, గజ్జి సోమయ్య, రామిని శివరాజు, కూరెల్లి ఉపేందర్, మార్యాల అశోక్, బెజగం భిక్షపతి, వనమాల శ్రీనివాస్, బెలిదె నరసయ్య తదిరులు పాల్గొన్నారు

# జాతీయ రహదారులను అభివృద్ధి చేయాలి

### హైవేపై సర్వీసు రోడ్డును పొడిగించాలి : ఎంపీ కావ్య

శివశంకర్‌కు వినతి పత్రాలను అందిస్తున్న ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 24 : మెరుగైన రవాణా సౌకర్యం ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యపడుతుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. మంగళవారం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారుల అభివృద్ధికి సంబంధించిన వినతి పత్రాలను హైదరాబాద్‌లోని నేషనల్ హైవేస్ కార్యాలయంలో రీజినల్ ఆఫీసర్ శివశంకర్‌ను స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి ఆమె అందజేశారు. హైదరాబాద్ – భూపాలపట్నం జాతీయ రహదారిలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని నిడిగొండ, చాగల్, స్టేషన్‌ఘన్‌పూర్, చిన్న పెండ్యాల, కరుణాపురం వరకు సర్వీస్ రోడ్డును పొడిగించాలని కావ్య కోరారు. చిన్న పెండ్యాలలో సెంట్రల్ లైటింగ్ లేనందున ట్రాఫిక్ సమస్యతో పాటు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. సర్వీస్ రోడ్డు పొడిగింపుతో పాటు ఆయా గ్రామాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్–353లో సీఆర్ నగర్, భూపాలపల్లి నుంచి ఘనపూర్ వరకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. భూపాలపల్లి పట్టణం వాణిజ్య పరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్నదని ఆమె తెలిపారు. బొగ్గు, ఇసుక, యాష్ లిఫ్టింగ్‌తో వాహనాల రద్దీ పెరిగి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దీనిపై సానుకూలంగా స్పందించిన నేషనల్ హైవేస్ రీజినల్ ఆఫీసర్ శివశంకర్ నిడిగొండ, చాగల్, స్టేషన్ ఘనపూర్, చిన్న పెండ్యాల, కరుణాపురంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జితోపాటు సెంట్రల్ లైటింగ్ వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌ను స్థల పరిశీలన చేసి వెంటనే పనులు ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసినట్లు కావ్య వివరించారు. వరంగల్ –ఖమ్మం రహదారిని నాలుగు లైన్లకు విస్తరించేందుకు నేషనల్ హైవే అథారిటీకి పంపిస్తామని వెల్లడించారు. భూపాలపల్లి బైపాస్ రోడ్డు రూ.660 కోట్లతో మంజూరై టెండర్ దశలో ఉందన్నారు. వీలైనంత త్వరగా పనులు ప్రారంభిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి కుటుంబానికి డీపీవో పరామర్శ


మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న స్వరూపారాణి

తరిగొప్పుల, సెప్టెంబర్ 24 : ఇటీవల మృతి చెందిన మండలంలోని సోలిపురం పంచాయతీ కార్యదర్శి చింతల కృష్ణ కుటుంబాన్ని జిల్లా పంచాయతీ అధికారి స్వరూపారాణి మంగళవారం పరామర్శించారు. అనంతరం సంస్మరణ సభను ఎంపీడీవో నిర్వహించారు. స్వరూపారాణి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శిగా కృష్ణ గ్రామానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. నిత్యం ప్రజలతో కలిసి ఉంటూ అంకితభావంతో విధులు నిర్వర్తించేవారని ఆమె గుర్తు చేశారు. అనంతరం గ్రామ కార్యదర్శులు మృతుడి కుటుంబానికి సాయం అందించారు. వారిని స్ఫూర్తిగా తీసుకున్న పదో తరగతి విద్యార్థులు, రూ.2.30 లక్షలను సేకరించి మృతుడి కుమార్తె పేరున రూ.1.50 లక్షలు సుకన్య సమృద్ధి యోజన పథకంలో, కుమారుడి పేర రూ.80 వేలను డిపాజిట్ చేసి బాండ్లను డీపీవో చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మాలతి, తరిగొప్పుల, నర్మెట ఎంపీడీవోలు దేవేందర్‌రెడ్డి, అరవింద్‌చౌదరి, టీపీఎఫ్ జిల్లా అధ్యక్షుడు విజయ్, సంతోష్, రాష్ట్ర నాయకులు లింగం, మండల అధ్యక్షులు రాజేందర్, వంశీ, రవీందర్, భాగ్యలక్ష్మి, మమత, మాధవి, హరిత, రత్నరాజు,రాజశేఖర్, శ్రీకాంత్,రాజు, భాను, దిలీప్ పాల్గొన్నారు.

### చికిత్స పొందుతూ
## డిగ్రీ విద్యార్థి మృతి

రఘునాథపల్లి, సెప్టెంబర్ 24: చికిత్స పొందుతూ డిగ్రీ విద్యార్థి మృతి చెందిన ఘటన మండలంలోని వెల్దిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెల్దికి చెందిన రాపాక దిలీప్ (22) డిగ్రీ ఫలితాల్లో కొన్ని సబ్జెక్టుల్లో ఫెయిల్ అయ్యాడు. దీంతో మనస్తాపానికి గురైన దిలీప్ ఈ నెల 22న ఇంట్లో ఎవరూలేని సమయంలో పురుగుల మందు తాగి ఆపస్మారక స్థితికి చేరుకున్నాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితుడిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని గాంధీ దవాఖానకు తరలించారు. దిలీప్ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడని ఎస్సై దూదిమెట్ల నరేశ్ తెలిపారు.

## తెగుళ్లను నివారించాలి

పాలకుర్తి,సెప్టెంబర్ 24: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పత్తి పంటకు ఆశించిన తెగుళ్ల నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు పరశురామ్‌నాయక్ సూచించారు. మంగళవారం మండలంలోని బమ్మెరలోని పత్తి పంటను క్షేత్ర స్థాయిలో ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కాయ కుళ్లు, నల్లమచ్చ తెగులు సోకిందన్నారు. దీని నివారణకు ప్లాంటమైసిన్ స్ట్రెప్టోమైసిన్‌ను లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఏవో రేపాల శరత్‌చంద్ర పాల్గొన్నారు.

## జఫర్‌గఢ్ మండల ప్రత్యేకాధికారిగా రాధాకృష్ణ

రాధాకృష్ణను సన్మానిస్తున్న అధికారులు

జఫర్‌గఢ్, సెప్టెంబర్ 24 : మండల ప్రత్యేకాధికారిగా పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి వై రాధాకృష్ణ మంగవారం బాధ్యతలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మండలంలో 2022 నుంచి 2024 ఆర్థిక సంవత్సరం వరకు 15వ ఆర్థిక సంఘం నిధుల పెండింగ్ పనులపై మాజీ ఎంపీపీ రడపాక సుదర్శన్, మాజీ ఎంపీటీసీలు, ఎంపీడీవో, పీఆర్ ఏఈ, ఇరిగేషన్ ఏఈలతో సమావేశం నిర్వహించారు. పెండింగ్ పనులపై ఎంపీడీవో, ఎంపీటీసీలతో చర్చించి పక్షం రోజుల్లో పనులు పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి రాధాకృష్ణ ఆదేశించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులతో గ్రామాల వారీగా వివిధ సమస్యలపై సమీక్షించారు. స్థానిక సంస్థల ఎన్నికలు, గ్రామాల్లో వర్షాలు, విష జ్వరాలపై మాట్లాడారు. పనుల్లో ఎవరైనా అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి రాధాకృష్ణను ఎంపీడీవో, సిబ్బంది సన్మానించారు.

## ఆకుకూరల్లో సమృద్ధిగా పోషక పదార్థాలు

### ఐసీడీఎస్ ఏసీడీపీవో సత్యవతి

లింగాలఘనపురంలో మాట్లాడుతున్న సత్యవతి

లింగాలఘనపురం, సెప్టెంబర్ 24 : గ్రామీణ ప్రాంతాల్లో విరివిగా లభించే ఆకు కూరల్లో సమృద్ధిగా పోషక పదార్థాలు ఉంటాయని ఐసీడీఎస్ ఏసీడీపీవో సత్యవతి అన్నారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా మండలంలోని రైతువేదిక భవనంలో ఐసీడీఎస్ అధ్వర్యంలో మంగళవారం జరిగిన మండల స్థాయి సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆటపాటల ద్వా రా అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పూర్వ విద్యను అందిస్తున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రా ల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. అంగన్‌వాడీలపై ప్రజల్లో అవగాహన కలిగించేందుకే నెల రోజులపాటు పోషణ మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, వైద్యాధికారి రవితేజ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు హంసమ్మ, పుష్ప, హెల్త్ సూపర్‌వైజర్లు సుజాత, భాగ్య, అంగన్‌వాడీ టీచర్లు కొడితాల రాణి, నీలం ఇందిర, ఓడపెల్లి విజయలక్ష్మి, సావిత్రి, కోటేశ్వరి, గౌసియా ,ప్రభావతి ,మంగ, రమాదేవి, వసంత పాల్గొన్నారు.

**దేవరుప్పులలో..**

దేవరుప్పుల : మండలంలోని సింగరాజు పల్లి అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర బాలికలు తీసుకోవాల్సిన పోషక విలువలపై ఛాయాచిత్ర ప్రదర్శన కొనసాగించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ కిశోర బాలికలు ఐరన్, క్యాల్షియం ఉన్న పల్లీలు, నువ్వులు, బెల్లం, కోడిగుడ్లు,,ఆకుకూరలు తీసుకోవాలన్నారు. బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం సుచరిత, పంచాయతీ సెక్రెటరీ మధుకర్, ఏఎన్‌ఎం సుజనా, కవిత, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

నీలిమ ఆస్పత్రిలో రోగులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## నియోజకవర్గ ప్రజలకు అండగా నేనున్నా..

- పేదల ప్రజలకు ఉచితంగా తనవంతుగా వైద్యం అందిస్తా
- జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ, సెప్టెంబర్ 24 (నమస్తే తెలంగాణ) : 'జనగామ నియోజకవర్గ ప్రజలకు నేను ఎల్లప్పుడూ అండగా ఉంటాను.. ఎవరూ అధైర్యపడొద్దు..' అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భరోసా ఇచ్చారు.. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ ఘట్‌కేసర్‌లోని నీలిమ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న నియోజకవర్గ ప్రజలను ఆప్యాయంగా పలకరించి ఆరోగ్యం జాగ్రత్తగా ఉందా.. అని వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. వారి క్షేమాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులను ఆదేశించారు. ఆరోగ్యంపై ఆరా తీసి, బాధిత కుటుంబాలకు భరోసా ఇవ్వడంతో పల్లా సేవలను జనగామ నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు. కాగా, అంతకుముందు జనగామలోని ధర్మకంచలో దివంగత సీపీఎం నాయకుడు బొట్ల చిన్న శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా మృతుడి భార్య, కుమారుడిని ఓదార్చారు.

## తాటికొండకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 24 : డివిజన్ కేంద్రం నుంచి తాటికొండకు ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎండీ యూనస్ సంబంధిత అధికారులను కోరారు. ఈ మేరకు మంగళవారం ఆర్టీసీ కంట్రోలర్ బాబుకు వినతి పత్రం అందించారు. యూనస్ మాట్లాడుతూ గతంలో తాటికొండకు బస్సు సౌకర్యం ఉండేదని, దీన్ని రద్దు చేయడంతో కొత్తపల్లి, తాటికొండ, జిట్టగూడెం గ్రామాలకు చెందిన విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరంగల్– 1 డిపో మేనేజన్ స్పందించి వెంటనే బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని ఆయన కోరారు.

## చెరువు, కుంటల్లో వ్యర్థాల తొలగింపు

స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 24 : ప్రపంచ నదుల దినోత్సవం సందర్భంగా మండలంలోని చాగల్ జడ్పీ హైస్కూల్ ఎన్‌సీసీ విద్యార్థులు చెరువు, కుంటల్లోని వ్యర్థాలను తొలగించారు. తెలంగాణ 10వ బెటాలియన్ ఎన్‌సీసీ అధికారి మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మన దేశంలో నదులను పవిత్రంగా భావిస్తూ పూజిస్తారని, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నాలుగో ఆదివారం ప్రపంచ వ్యాప్తంగా రివర్ డే జరుపుకుంటారన్నారు. ఈ నేపథ్యంలో అందుబాటులో ఉన్న చెరువులు, కుంటలను పరిశీలించి వ్యర్థాలతో నీరు కలుషితం కాకుండా వాటిని తొలగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్‌ఎం అంజిరెడ్డి, ఎన్‌సీసీ మాజీ అధికారి కొల్లూరు ప్రకాశం, పరమేశ్వరి, విజయకుమారి, లలితకుమారి, రాజేంద్రప్రసాద్, రంజితకుమార్, రఘుపతి, సోమరాజు పాల్గొన్నారు.

## గొర్రెల మేకల పెంపకందారుల సంఘం కమిటీ ఎన్నిక

పేర్నె రవి

రఘునాథపల్లి, సెప్టెంబర్ 24 : గొర్రెలు, మేకల పెంపకదారుల సంఘం మండల అధ్యక్షుడిగా పేర్నె రవి ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక కురుమ సంఘం భవనంలో బీరప్ప గొర్రెల మేకల పెంపక దారుల సంఘం (ఫెడరేషన్) ఎన్నికలు జరిగాయి. మండల అధ్యక్షుడిగా పేర్నే రవి, ఉపాధ్యక్షుడిగా బడితె శ్రీనివాస్ , కార్యదర్శిగా మరాటి జంపయ్య , డైరెక్టర్లుగా పేర్నె వెంకటేశ్, నాగరాజ్, అనిల్, ద్యావర రాజు, పేర్నె ప్రసాద్, లెనిన్‌ను ఎన్నుకున్నారు.

## నర్మెట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎం అబ్బయ్య

బాధ్యతలు స్వీకరిస్తున్న అబ్బయ్య

నర్మెట, సెప్టెంబర్ 24 : నర్మెట సీఐగా ఎం అబ్బయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సాధారణ బదిలీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఇక్కడ పనిచేసిన సీఐ సాయి రమణ దుగ్గొండి సర్కిల్‌కు బదిలీ కాగా, కమిషనరేట్ సీఎస్‌సీలో విధులు నిర్వర్తిస్తున్న అబ్బయ్యను నర్మెట సీఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అబ్బయ్య మాట్లాడుతూ నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట మండలాల్లో ఫిర్యాదుదారులు పోలీస్‌స్టేషన్లలో సంప్రదించాలన్నారు.

## 27న ఎస్‌ఎఫ్‌ఐ నేతృత్వంలో విద్యార్థి మహాగర్జన

బచ్చన్నపేట,సెప్టెంబర్ 24 : పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు వెంటనే విద్యార్థులకు చెల్లించాలని కోరుతూ ఈ నెల 27న ఎస్‌ఎఫ్‌ఐ ఆద్వర్యంలో విద్యార్థి మహాగర్జన నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం మండల కార్యదర్శి మురళీకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమంపై పాలకులు వివక్ష చూపుతున్నారని అన్నారు. నేటికీ రాష్ట్రంలో విద్యామంత్రిని నియమించకపోవడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగర్, దీన, నివేదిక, చిన్నయి, నిఖిల్, సూర్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## 108 బంగారు పద్మాలతో బుగులు వెంకన్నకు పూజలు

చిల్పూరు, సెప్టెంబర్ 24 : మండల కేంద్రంలోని బుగులు వేంకటేశ్వర స్వామివారికి మంగళవారం అష్టాదశ పాద పద్మారాధన పూజలు చేశారు. తిరుపతిలో జరిగినట్లుగా 108 బంగారు పుష్పాలతో అభిషేకాలు కొనసాగించారు. అనంతరం భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. ఆలయ ఇన్‌చార్జి ఈవో ఎస్ మోహన్‌బాబుమాట్లాడుతూ అష్టాదశ పాద పద్మారాధన పూజలను ప్రతి మంగళవారం నిర్వహిస్తామన్నారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ పర్యవేక్షణ భువనగిరి డివిజన్ అధికారి ఎంవీ వెంకటలక్ష్మీ, ఆలయ శాశ్వత దాత పొట్లపల్లి శ్రీధర్‌రావు–కిరణ్మయి దంపతులు, మాజీ దేవస్థాన డైరెక్టర్ సంగోజు మోహన్‌చారి–శంకరలక్ష్మీ దంపతులు, ప్రధాన అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్‌శర్మ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్‌వోసీ అందజేత

జనగామ రూరల్, సెప్టెంబర్ 24 : మండలంలోని వెంకిర్యాలకు చెందిన ఎదునూరి దీపిక గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండడంతో వైద్య ఖర్చుల కోసం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ గౌడ్ సీఎంఆర్‌ఎఫ్‌లో నిధులు మంజూరు చేయించారు. దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లడంతో రూ.1.50 లక్షలు మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన ఎల్‌వోసీని మంగళవారం బాధిత కుటుంబానికి కిరణ్‌కుమార్‌గౌడ్ అందించారు. మాజీ మున్సిపల్ చైర్మన్లు వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, ఎర్రమల్ల సుధాకర్, మాజీ వైస్ చైర్మన్ కంచ రాములు, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు మహేందర్, నాయకులు సర్వాల కరుణాకర్ రెడ్డి, నర్సింగరావు, దూడల సిద్ధయ్య, సేవాదళ్ అధ్యక్షుడు సుంకరి శ్రీనివాస్ రెడ్డి, చిర్ర సత్యనారాయణ రెడ్డి, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## 'రైతుభరోసా'ను వెంటనే అమలు చేయాలి : సీపీఎం

సీపీఎం కార్యకర్తలతో సాంబరాజు యాదగిరి

జనగామ రూరల్, సెప్టెంబర్ 24 : రైతులకు పంట సాయం కింద రైతు భరోసా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, మండల కార్యదర్శి బోడ నరేందర్ డిమాండ్ చేశారు. మండలంలోని వడ్లకొండలో సీపీఎం గ్రామశాఖ మహాసభ మంగళవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేయాలని కోరారు. అనంతరం శాఖ కార్యదర్శులుగా కాస జగన్, మాద్దోజు రామసోక్కంను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్, సికిందర్, సత్తయ్య, సిద్ధయ్య, కొమురయ్య, శివ, యాదగిరి, ఉప్పలయ్య, మురళి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.